రాష్ట్రీయకాంగ్రెసు సంఘముల కార్యవర్గం సభ్యుల పేర్లను, ఇక్కడి జిల్లా కాంగ్రెసు సంఘము ఫిర్కా కాంగ్రెసు సంఘముల లేక తాలూకా కాంగ్రెసు సంఘముల, ఆఖరుకు గ్రామ కాంగ్రెసు సంఘముల సభ్యుల పేర్లను వేర్వేరుగా నాకు పంపించవలసినదని నేనుకోరియున్నాను. కాని ఎంతదూరము విస్తరింపజేసినను, ఇవిజనులు గుంపులు గుంపులుగా చేసెడి సత్యాగ్రహపు ఉద్యమము కాజాలదు.– నేనూహించగలిగినంత వరకు ఇది వ్యక్తిసత్యాగ్రహముగానే యుండగలదు.– అందులోనే నేనువిధింపనేరతులయందు వృశ్యాసము గలిగి, వాటిని నెరవేర్చేవారి మట్టుకు మాత్రమే యుండగలదు".

సత్యమూర్తి గారికి గాంధిమహాత్ముని సందేశం

ఎస్. సత్యమూర్తి గారు ప్రత్యేకముగా టెలిగ్రాం పంపు. తమకు మహాత్మాగాంధి గారి కార్యదర్శి యగు మహాదేవదేశాయిగారి వద్దనుండి యీ దిగువ వార్త వచ్చినదని తెలిపిరి.–

డాక్టర్లు మీకు ఆరోగ్యము కుదిరినట్లు తెలిపినందుకు బాపూజీ సంతసించెను. రాజాగారి ఆతిథిగ (జైయిలులో) మీరుఆరోగ్యవిషయమై శ్రద్ధవహించెదరని నమ్ముచున్నారు"

సత్యమూర్తి గారు మదరాసు నగరంలోనే ఒకవారం రోజులలోగా సత్యాగ్రహం చేయుదురని తెలుపుచున్నారు,

మదరాసుస్పీకరు సాంబమూర్తిగారి సత్యాగ్రహోత్సవము

మదరాసు శాసనసభయగు అసెంబ్లీస్పీకరు (అనగా అధ్యక్షుడు) అగు బులుసు సాంబమూర్తిగారు డిసెంబరు 3 వ తేదినాటి లేఖలో మదరాసు గవర్నరుగారికి తెలిపినప్రకారము ౪ వ తేదిన సత్యాగ్రహము చేయుటకై మదరాసు నగరమందు తమయింటినుండి బయలుదేరగానే పోలీసువారిచే అరెస్టుచేయబడిరి

మంగళతోరణములు

సాంబమూర్తి గారియిల్లు మామిడాకులతోరణాలతోను కాంగ్రెసు త్రివర్ణపతాకములతోను అలంకృతమైయుండెను ఇంటిపెద్దలు, పిల్లలు అందరును కొత్తవస్త్రములను సింగారించుకొనిరి. ఇంటికివచ్చిన స్త్రీలకు కుంకుమ తాంబూలసత్కారము చేయుబడెను.

సాంబమూర్తి గారు ఉదయము ౯ గంటలకు ప్రాతఃకాలయాత్రకు సిద్ధమై తమను సాగనంపుటకు వచ్చిన పెద్దలతో మాట్లాడుచుండిరి.

౯ గంటలకు కొంతముందుగా కళా వెంకటరావు గారు అయింటివెదుట జనసమూహము నుద్దేశించి ఉపన్యసించుచు అందరు నెమ్మదిగా యుండవలెనని యు కేకలు వేయరాదనియు చెప్పిరి. సాంబమూర్తిగారివెంట పోదలచినవారు నోరెత్తకుండ శాంతముగా నడువవలెనని విన్నవించిరి.–

సాంబమూర్తి గారియొక్కయు, వారిమిత్రుల యొక్కయు కుటుంబములలోని స్త్రీలుకొందరు వాకిటికడపవద్ద నిలుచుండియుండిరి. సాంబమూర్తి గారు వాకిటికి రాగానే నారాయణరావు గారి సతి వారివద్దకుపోయి నొసటకుంకుమ బొట్టుపెట్టి హారతినిచ్చెను.– పళ్లెరంబునుండి తాంబూలమును సాంబమూర్తి గారు తీసికొని చిరునవ్వుతో యిల్లుదాటిరి

ఇల్లుదాటి ఒకపదిజానెడు దూరము నడచిపోవుసరికి మైలాపూరు డివిజను పోలీసు ఇన్స్పెక్టరు సుబ్బయ్యగారు మరికొందరు పోలీసుఅధికారులతో "మిమ్ములను అరెస్టుచేయుటకై వచ్చితిమి" అనిరి.– "వారంటును తెచ్చి ఉంటారనుకుందును" అని సాంబమూర్తి గారడిగిరి.– ఇన్స్పెక్టరుగారు మదరాసుప్రభుత్వప్రధానకార్యదర్శి శ్రీ. వెంకటరామమూర్తి గారి సంతకముగల వారంటునుచూపిరి. సాంబమూర్తి గారు దానినిచదువుకొని, మడిచి ఇన్స్పెక్టరు గారికిచ్చి "ఇక పోవుదము" అనిరి.

అంతట సాంబమూర్తి గారు పోలీసుఅధికారులతో కూడపోయి కొన్నిగజాలదూరంలో ఉన్న ఇన్స్పెక్టరుగారి కారులో ఎక్కిరి.– కారువెంటనే పోలీసు స్టేషనుకు గొనిపోబడెను.–

... టలకు కాఫీ తెచ్చియివ్వగా సాంబమూర్తి గారు త్రాగి, తమను సాగనంపుటకువచ్చిన మిత్రులకు శ్లాఘించిరి. కొంతసేపైన తర్వాత సాంబమూర్తి గారి సామానును పోలీసు స్టేషనుకు తెచ్చిరి. ... గారు వాటిని రైల్వేస్టేషనుకు పంపెదమనిరి.– ఒకపక్కచుట్ట, ఒకసూటుకేసు, ఒక పరుపుమాత్రముండెను.– కళా వెంకటరావు గారు పోలీసుఇన్స్పెక్టరుతో "వారికివిఅవసరములుకాకపోతెను–కాబట్టి వారిసామానువల్ల మీకుబాధలేదు" అనిరి

సాంబమూర్తి గారు వెంగళూరు యశ్వంతపురము లో వెల్లూరికిగొనిపోబడిరి.– వారినివిచారణలేకుండ జెయిలులోనుంచెదరు.

ఒకయొక విచారణలేని ఖైదు

డిసెంబరు ౫ వతేది సాయంత్రము బొంబాయి నగరకాంగ్రెసు భవనమువద్ద యుద్ధప్రతికూలముగా ఉపన్యాసములు చేసి సత్యాగ్రహము చేయగలవని పూర్వపు బొంబాయి హోంమంత్రియగు కె. యం. మున్షీగారును, పూర్వపు నిర్మాణశాఖమంత్రియగు నారిమన్‌గారును డిసెంబరు ౪ వతేదిన అధికారులకు తెలియబరచియుండిరి వారలు ౫ వతేది తెల్లవారుజామున భారతదేశరక్షణ నియమాలలో ౧౨౯ వ నియమంక్రింద అరెస్టుచేయబడిరి

౪ వతేదిరాత్రి ౧౧౹౨ గంటలకు మున్షీగారు నిద్రపోయిరి, తెల్లవజామున ౪ గంటలకు వారికుమారుడు తిరిగిరాగోరి వాకిటికిపోయి వెంటనేయింట్లోకివచ్చి "వాండ్లువచ్చినారు" అనిచెప్పెను ఇంతలో ఇద్దరుపోలీసుఅధికారులు ప్రవేశించిరి. వారిలో ఇన్స్పెక్టరుగారొకరు మున్షీగారప్పటికే మేల్కొనియుండిరి.– మున్షీగారికి అధికారులరాకపంగతి తెలుపగా, మున్షీగారుచిరునవ్వుతో హాలులోకివచ్చిరి. అక్కడపత్రికలప్రతినిధులను వారు చూచి "ఓహో మీరప్పుడే ఇక్కడకున్నారా" అనిరి.– అందుకుపత్రికలవారలు ఈసారితాముతమకు తెలియనీయకుండ పోలీసు చర్యజరుగరాదని నిశ్చయించుకొని రాత్రియంతయు జాగరణచేసినామనిరి– మున్షీగారుపోలీసు అధికారులనుస్వాగతమిచ్చి ఆసనములపై నాసీనులగావించిరి,

"నేను గంటనుండి కనుపెట్టుకొనియుంటిని. మీరు మొందుగా యెందుకు తెలియబరచరు?" అనిరి. పోలీసుఅధికారులు చిరునవ్వునవ్విరి.

"మనస్సులెట్లుందునో చూతండి, నాలుగుగంటలకు మీరువస్తారని తలచి మేల్కొంటిని ఇప్పుడే సిద్ధమౌతాను. ఇపుడు ౪౹ గం. లైనది." అని మున్షీ గారనిరి. అర్ధగంటచాలునా? ౫ గంటలకు బయలుదేరుదము– అని ఇన్స్పెక్టరుగారనిరి.

మున్షీగారింటిలోపలికి పోయిరి. వారిమిత్రులు వారికి జెయిలులో వెంటనుంచుకొనవలసిన సామాను సర్దుచుండిరి. మున్షీ గారుపుస్తకాల ఆల్మారీనుండి మూడుపుస్తకములను తీసికొనిరి. ఇంతలో మున్షీ గారిని సాగనంపుటకు స్నేహితులు కొందరు కారులలో వచ్చిరి.

మున్షీ గారు ఖద్దరుతో టుధరించి డ్రాయింగు రూంలోకి వచ్చిరి. అక్కడ వారికి పూలమాలలు వేయుబడెను. శ్రీమతి మున్షీగారు పోలీసుఅధికారులతో సహా వచ్చినవారికందరికిని తేనీటినిప్పించిరి.

౫గం. లకు అందరును చిరి. మున్షీ గారిపతి వచ్చి మున్షీ గారికితిలకం దిద్దెను. మున్షీ గారు భార్యసెలవుగైకొని పిల్లలను కౌగలించుకొని, తనయొకక మిత్రులనువీడ్కొని అశీర్వదించి, పెద్దలకు నమస్కరించి పోయిరి.

గాంధిమహాత్ముని అనుమతి పొందని సత్యాగ్రహము

రాజమండ్రి, డిసెంబరు ౬–

చక్రిక్రిష్ణా రావుగారు [కాంగ్రెసులో పాతలాయర్యుడు] సత్యాగ్రహముచేయుటకు గాంధిమహాత్మునిచేత అమోదింపబడినవారి పేర్ల జాబితాలో పేరు లేదు, వీరునిన్నప్రొద్దున సీతానగరంలో సత్యాగ్రహముచేసిరి– నేడు ప్రస్తుత రాజమండ్రిలో జాయింటుమేజిస్ట్రేటుగారి కోర్టులో విచారణజరిగినది. "నేను జిల్లాకాంగ్రెసు సంఘమువారి అనుమతి పొందకుండానే సత్యాగ్రహముచేసినాను– డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారుదిగినంగతుతైన తర్వాత సీతానగరంలో ప్రజలునిరుత్సాహులైనారన్న దురభిప్రాయమును తొలగించుటకే నేనీలాగునచేసినాను" అనిక్రిష్ణారావు గారు కోర్టులో చెప్పిరి.– నేడుకోర్టుచాలించబడేదాక కోర్టులోనుండవలెను, 300 రూపాయీలుజుర్మానాచెల్లించవలెను, లేకపోతే ౬ నెలలుకఠినశిక్ష అనుభవించవలెను—అని మేజిస్ట్రేటు శిక్షవిధించెను.– కి. క్లాసు యిచ్చెను.

(ఆంధ్రపత్రిక)

వెట్టిచాకిరి అవస్థలు

న్యాయశాస్త్రలోపముల సవరణ అవసరము

(చెన్నమనేని నరసింగరావుగారు, బీ ఏ, బి ఏ జి)

నైజాంరాష్ట్రపు ప్రజలదారిద్ర్యము కు ముఖ్య కారణములలో వెట్టిచాకిరి లంచగొండితనము చేర్చబడినవి యీదురాచారపిశాచముల కు వ్యవసాయదారులు వారిమీదఆధారపడే వేరేవృత్తి వాండ్లుచాలఅవస్థలకుగురిఅవుతున్నారు యిందువల్ల సహరిజనులు యొక్క వనష్టపడుతున్నారు వీరలు సాంఘీకదురాచారములచేతబాధపడుకష్టములుచాలనట్లుగా వెట్టిచాకిరిపద్ధతి సిరినిఎప్పిచేయుటకు నైజాంరాష్ట్రమునకేగాక భారతదేశమంతటకు ను గొప్పకళంకము వీటనిభారతలో ఎట్టికైనవర్ణ హిందువులు యొన్నితపస్సులు యజ్ఞాలుచేసినను తక్కనే వీటినిగురించి విస్తారముగావిచారింతుము

	వెల
బియ్యము	౦ ౬ ౦
పప్పు	౦ ౦ ౬
నెయ్యి	౦ ౪ ౦
శర్కర	౦ ౧ ౦
గోధుమలు	౦ ౧ ౪
వుల్లిగడ్డలు	౦ ౦ ౪
వుప్పు	౦ ౦ —
మిర్యపుకాయలు	౦ ౦ ౪
కొబ్బర	౦ ౦ ౪
గసాలు	౦ ౦ ౨
ధన్యాలు	౦ ౦ ౨
సిగరెట్లు	౦ ౦ ౬
అగ్గిపెట్టె	౦ ౦ ౧
	౦ ౧౫ ౧౦

గ్రామోద్యోగులు అనగా పటేలు కర్ణాలు, గ్రామప్రజలకున్న పైఅధికారులకుమధ్యవర్తులు. యిట్టిప్రభుత్వోద్యోగులు ప్రజలనుంచియే వెట్టిచాకిరిచేయించుకొన్నను, లంచాలుతీసుకున్నను సాధారణముగా వీరిద్వారనేజరుగును గ్రామపుభూములు సంవత్సరమునకు రెండుసార్లు గిర్దావర్లు తహసీలుదారు మొదలగుఉద్యోగులచేత సేద్య వివరములగురించి వేరేవిషయములగురించియు పరిశీలించ (తనిఖీ) బడును యిట్టిసమయములో గిర్దావర్లకు సాధరణముగా భూమ్యాదాయముపై నూటికిరూపాయివంతునలంచముసమర్పించబడును కొన్నిగ్రామములలో ఆదాయసంబంధములేక యిదోవొక మొత్తము యేర్పాటుండును యివి గ్రామములఆచారముబట్టి, లంచముతీసుకు నే ఉద్యోగులప్రకృతినిబట్టి మార్పుచెందుచుండును కొందరు సాధారణమామూళ్లకంటె రెండురెట్లు తీసుకొనిదితృప్తిచెందక వారుభూమ్యాదాయముపై నూటికిరెండురూపాయలచొప్పున తీసుకొందురు యివిగాక వీరికిగ్రామములో నివసించునన్ని దినములు ఆహారపదార్థములు ఉచితముగాయివ్వబడును వేరేవీరివెంబడిజవానులు మొదలగువారలకుకట్నాలివ్వవలసియుండును సాధారణముగా గ్రామములో గిర్దావరుగారు వున్నదినములలో యీక్రిందవ్రాయబడిన వస్తువులుచితముగా కోమట్లవద్ద తీసుకొందురు

యివిగాక పాలుపెరుగు రెండుకాలగును యివన్నికలిపితే వొకరూపాయికంటెయెక్కువఅగును వీరివెంబడి యెద్దులజతలేక గుర్రమువున్నట్టైతే వాటికిచొప్పు తెలుకపిండి శనగలు మొదలగునవి కూడఉచితమే వీరుతీసుకునపదార్థములన్నిటికి పైకముయిచ్చినట్టయితే వారికివచ్చేజీతమంతవారికిండికే సరిపోవును "అయ్య వ రీసంపాదన అమ్మ గారి పసుపుకుంకుమకు" అవునను సామెత వీరియందుసార్థకమయి వుండును, పూర్వముతహసీలుదారు మొదలగు ఉన్నతోద్యోగులుసహితము కొందరులంచములుతీసుకొనుటయు గ్రామములో పర్యటనము వేయునప్పుడు తమకుఅవసరముకంటె యెక్కువఆహారపదార్థములుచితముగా తీసుకొనుచుండిరి ప్రస్తుతము యీదురాచారము పైఉద్యోగులమట్టుకుచాలతగ్గినది యీసంబంధములో వొకవిషయం ఉన్నతోద్యోగుల ప్రజలదృష్టికి తేవలసియున్నది ఉన్నతోద్యోగులు గ్రామములో పర్యటనముచేయునప్పుడు తాముభుజించే పదార్థములకు వాడుకునేవస్తువులకు సరియగుపైకమిచ్చెదరు కాని వారివెంబడివుండెగుమాస్తాలు మొదలగువారలు ఉచితముగా నే అన్నివస్తువులుగ్రహించెదరు.

దీనివిషయం ఉన్నతోద్యోగులు శ్రద్ధవహించెదరుగాక

ఇక రక్షకశాఖవారు యీ ముంతజిములుగారు తమగ్రామములలో పర్యటనమునకు వచ్చినప్పుడు ఉచితముగ ఆహారపదార్థములుగైకొనుటలో వారి యరు వీరు గ్రామములో పర్యటన చేయునప్పుడు ప్రతిదినముయీక్రింద వ్రాయబడిన పదార్థములుఉచితముగా గైకొందురు

బియ్యం నెయ్యి చక్కెర ఉప్పు పప్పు గోధుమలు సనిగెలు వుల్లిగడ్డలు చింతపండు గ్యాసునూనె వెల్లిగడ్డలు ధనియాలు, కొబ్బరి గసాలు అల్లం లవంగాలు అగ్గిపెట్టె వర్గ పసుపు జిల్కర పాలుపెరుగుకువేరే సుమారు రెండుకాలగును మొత్తముగారెండిఖర్చుప్రతిదినము రెండురూపాయలకంటెతక్కువకాదు వీరుతీసుకునేపదార్థములకుసరిగా పైకముయిచ్చినట్టయితే భూమ్యాదాయశాఖ సోదర ఉద్యోగులకు గిర్దావరుగారివలె వీరివేతనముకూడ వీరి పరివారముయొక్క భోజనముకే సరిపోవును

ఇక అబ్కారీశాఖను గురించి విచారింతము యిప్పుడు ప్రభుత్వముచే అవలంబింపబడిన పద్ధతుసిసము యొక్క ఆదర్శము క్రమముగా మద్యపాననిరోధమైనను యీ శాఖ ఉద్యోగుల నడవడి చూచినయెడల యిట్టభావానికి చాల విరుద్ధముగనున్నది వారలెప్పుడు ఆదాయముపెంచి పైకము సంపాదించవలెనని ప్రయత్నింతురు కాని త్రాగుబోతుతనము తగ్గించుటయందు శ్రద్ధవహించరు ఈశాఖకుచెందిన సబు యినిస్పెక్టరు వారిక్రింది ఉద్యోగలు ముస్తాజర్లవద్ద ఆచరించుకొనుసంగ్యాలను ప్రకటించుటకు వీలులేదు హరిజనులవద్ద కోళ్లు గుడ్లు త్రాగు మొదలగునవి ఉచితముగాగ్రహించుటయేగాక వీరితో వెట్టిపని తీసుకొని యితరసమయములందు ఉచితముగా పనిచేయించుకొందురు

అటవీశాఖవారుకూడ యిదేవిధముగ సేద్యగాండ్రు గొల్లలు మొదలగువారి నద్దినుంచి బాధపడుచుండురు

వెట్టిచాకిరి విషయం యివన్ని విచారించి తర్వాత మనలో వొకప్రశ్న ఉదయించుచున్నది దీనిని నిషేధించు విషయం దయామయులగు శ్రీ ప్రభువుగారి ఆజ్ఞ ఆయినప్పటికిన్ని ప్రజలేదుకు యిటిపనులచేయుచున్నన్నారు దీనికి రెండు కారణాలగుపడుచున్నవి మొదటిదిఅవిద్య దీనివలన న్యాయశాస్త్రముయొక్క భావము వీరు తెలుసుకొని దానికి విరుద్ధము జరిగినప్పుడు తమకున్న బాధికారములను తెలుపుకొని తమకష్టములనివారించుకొనుశక్తి వీరికిలేదు ఇదిలోపము తీసివేయుటకు నిర్బంధప్రారంభవిద్య వయోజనవిద్య విద్యాప్రచారము రెండవకారణము-న్యాయశాస్త్రములో కొన్ని లోపములు వీటిచేత తమముఖ్యావసరములు నెరవేరుటకుపోవు సౌకర్యములు లభించకపోవుటచేత జనసామాన్యము ఉద్యోగులకులంచాలిచ్చి తమఅవసరములు నెరవేరు కొందురు యిట్టిలోపాలనుగురించి విస్తారముగ విచారించవలెను మొదట మనప్రభుత్వపు అన్నిశాఖలయొక్క ప్రాముఖ్యత వహించిన భూమ్యాదాయ శాఖను గురించి ఆలోచింతము బావి పారకములచేత సేద్యపయ్యే పొలములసమస్య చాల చిక్కగానున్నది


యిట్టిసేద్యములో చెరువుపారకము పొలములకు [illegible] పన్నులు సుమారు సమానముగనుండును బావిపారకముగల పొలములు [illegible] పొలము లో పడినట్టైతే పన్నులు రెండురెట్లు [illegible] [illegible] సంవత్సరములకు [illegible] భాగములు [illegible] ఈ పన్నుల [illegible] పరిష్కరించె విషయం [illegible] ప్రభువుగారు ఒక కమిటీ [illegible]

[illegible]

ములకు రెండుసార్లు పన్ను మాత్రము [illegible] [illegible]

మనరాష్ట్రములో [illegible] తెలంగాణాలో [illegible] [illegible] [illegible]

[illegible]



పెంటాంగ్యులర్ క్రికెటు ఆపునలయత్నము

గాంధిమహాత్ముని అభిప్రాయము

డిసంబరు గత వతేదీన బొంబాయిలో పెంటాంగ్యులర్ ఆటపోటీ సాగనీయవలెనని కొందరు యున్నందున గాంధిమహాత్ముని అభిప్రాయము పత్రికా విలేఖరులకు అభిప్రాయమిచ్చినారు

"సత్యాగ్రహుల అరెస్టులవల్లను, ఖైదులవల్లను, ముఖ్యముగా షదేశ నాయకుల అరెస్టులవల్ల కలిగినదుఃఖమునకు సూచనగా ఆటపోటీని ఆపె ప్రయత్నమునందు నాకపుడే తెలియజేయబడి నది. ఈపోటీలసంగతిగాని, వాటిసంప్రదాయములుగాని నాకు తెలియవని నేనుఒప్పుకొనవలసి యున్నది కాబట్టి నేనుఅభిప్రాయమిచ్చినను దానిని అట్టిపోటీలసంగతియు వాటిగురించిన ప్రత్యేకనిబంధనలసంగతియు తెలియనివాని అభిప్రాయముగానే చదవలెను అయినను ఈపోటీలను ఆపవలెనను వారిపైపే నా సానుభూతియుండ గలదని నేనుఒప్పుకొనవలసియున్నది. నేను ఏదోఒకవిధంగా ప్రజలసహాకారమును నాయుద్యమానికిపొందవలెనను ఆత్రముతోనిట్లు సత్యాగ్రహిని ఈఅభిప్రాయముచెప్పుటలేదు. ఈఉద్యమము సంపూర్ణముగా స్వతంత్రమైనదియు, ఆత్మప్రదర్శనమునకు ఆగంతుకసహాయముల నియు నేను చెప్పవలసియున్నది. అయినప్పటికిని ఆలోచనచేసేవారందరును యూరపుఖండంలో జీవితాల స్థిరతను నాగరికతను భయముకలిగించుచున్నట్టియు, అసలు సమూహ భయముకలిగించేటట్లు ఉన్నట్టియు యుద్ధంవచ్చెనని ఏడ్పుచున్న సమయంలో అట్టివినోదాలకు నేనిష్టపడను గాంధిమహాత్ముడు ఇంకను ఇట్లుచెప్పినారు

"ఇదేఅవకాశమునుచూచుకొని నేనుబొంబాయిజనులు ఆటలలోని ఇప్పటిసంప్రదాయము

జర్మను, బ్రిటిషు ఓడలకు పోరాటము

[illegible] సముద్రములో డిసెంబరు ౨౯ తేదీన ఒక బ్రిటిషుసాయుధ వాణిజ్యనౌకయు ఒక జర్మను నౌకయు మారువేషంవహించిన జర్మను యుద్ధనౌకయు పరస్పరం గానుండి చాలాసేపు పోరాడినవి బ్రిటిషునౌకకు కొంత ప్రమాదం గలిగింది జర్మనునౌక కేమి నష్టముకలిగినదో తెలియదు

మహార్షి వేశ్యావిధులముల వారలను వేశ్యాపోటీ లన్నిటలు నేర్పు [illegible] నా లోకకీర్తియున్నది. కాలేజీలకు, సంస్థలకుపోటీ లంటే అదినాకు అర్థంకాగలదు. కానిహిందూ పార్సీ, ముసల్మాను మున్నగుకుల భేదములనుబట్టి పోటీవర్గముల నేర్పరచుట ఎందుకో నాకుఇంతవరకును తెలిసియుండలేదు, అట్టివి ఆటకాంప్రదాయములుకావు కాబట్టి వాటినిఆటకాంప్రదాయముల లోను క్రీడలలోను నిషిద్ధమైనవాటినిగ భావింతురని నేను అనుకొనవలసినవాడను. మతభేదభావము సోకనిఏదేని ఒకజీవితరంగము మనకు ఉండరాదా! కాబట్టి ఈఉద్యమంతో ఏమైనా సంబంధముగలవారలు ఈపోటీనిఆపి, విశాలమైన భావముతో అత్యున్నతదృక్పథమునుబట్టి ఆలోచించి, ఆటలలోనుండి మతభేదకళంకములను తొలగించివేయుటకును నిశ్చయించిన మంచిదనివాతోరిక.

నేనుభయముతోను, [illegible]తోను, వీక్షము లోగాని యువకులు చంపబడుచుండుటయేగాక, వారలుకూడ ఇతరులను చంపుటయు మను మానవుడు శ్రమపడిసాధించిన మహోన్నతఫలితములను నాశనముచేయుటయందును నున్నట్టియున్న సమయములోకూడ ఆదేశంలో వినోదాలకు విపూర్తముకలిగించరు [illegible] ఉన్నగు వారలకు క్షమాపణలతోను వైవిధ్యము చెప్పినాను

విచారణలేకుండ జైలునివాసములు

మదరాసు ఆ పెంటిల్లి [illegible] సుసా [illegible] గారు డిసెంబరు ౪ వతేది గంటలకు అరెస్టు చేయబడి వెల్లూరుజైలుకు కొనిపొబడిరి. [illegible] లేదు. ఇట్టి బొంబాయిరాష్ట్రపు పూర్వపుహోంమంత్రి మున్షీగారును, పూర్వవిద్యా శాఖమంత్రి నారీమన్ గారును సత్యాగ్రహముచేసె దమని అధికారులకు తెల్పగానే సత్యాగ్రహము జరుగవలసినరోజుకుముందు వేరువేరువారలను పోలీసులుఅరెస్టుచేసి జైళ్ళకుపంపిరి. వీరలకునువిచారణలేదు-అలహాబాదు విద్యాపీఠపువిద్యార్థి అశారాంకూడ ఇట్లేజైలులోనుంచబడినాడు. డిసెంబరు ౨ వ తేదిరాత్రి అఖిలభారతసంస్థాన ప్రజామహాసభ కార్యదర్శి బల్వంతరాయ్ మెహతాగారు అరెస్టుచేయబడి సబర్మతిజైలుకు గొనిపోబడిరి

యుగోస్లావియాకూడ లొంగుచున్నది

యుగోస్లావియా అఖరుకు జర్మనీకిలొంగేటట్లే కనపడుచున్నది. యుగోస్లావియా ప్రధానిగారు డిసెంబరు ౨౯ వతేదిన బెల్గ్రేడునగరంలో ఉపన్యసించుచు యుగోస్లావియాకూడ హిట్లరుగారుకోలపెట్టిన క్రొత్తయూరపునిర్మాణములో చేరవలెననియు, కాని ఏదియేమనప్పటికి తనస్వాతంత్ర్యమును, భద్రతనుకోల్పోయినదనియు చెప్పిరి.

ఉత్తరచైనాలో ఆందోళన

ఉత్తరచైనాలో పీపింగునగరంలో నవంబరు ౩౦వ తేదిన ఒకజపానీయ సైనికాధికారినిఎవరో ఒకచైనీయుడు హత్యచేసెను. అందుపైఅక్కడి జపానుసేనల ప్రధానాధిపతి ఇట్టి క్రూరచర్యలను మంచిపర్యవసానముకొనగలవని ప్రకటించినాడు అప్పటినుండి పీపింగులో ఆందోళనగానున్నది.

మార్సెలీసుపై బాంబులు

మార్సలీస్ పై ఏవోవిమానాలనుండి బాంబులుపడినపుడు ఫ్రెంచి ప్రభుత్వమువారు బ్రిటిషు ప్రభుత్వమునకు తమఆగ్రహాన్ని తెలియజేసిరి ఆ విషయమై బ్రిటిషుప్రభుత్వమువారింకను విచారణలు చేయుచున్నారు. విచారణ పూర్తియగువరకు సమాధానమునీయరు

పంజాబు ప్రధాని బంధువులు ప్రభుత్వాజ్ఞనుల్లంఘించుట

పంజాబు ప్రధానిబంధువులగు నవాబు [illegible] మహమూదలీ, మజహర్ అలీగారలు లాహోరులో గంగ అరెస్టుచేయబడి కాంగ్రాజిల్లాలోని పాలంపూరుకుతీసుకొనిపోబడి, అక్కడ [illegible] అధికారము చెల్లు హద్దులను దాటిపోరాదని ఆజ్ఞాపించబడి యుండిరి అయితే ఆజ్ఞనుల్లంఘించి డిసెంబరు ౨౯ వ తేదిన లాహోరుకువచ్చిరి. మహమూదలీ గారు ౩౦ వ తేదిన [illegible] మరల అరెస్టు చేయబడిరి. మజహర్ అలీగారు రావల్పిండిలో విద్యార్థిమహాసభకు అధ్యక్షత వహించుటకు పోయిరి.



అనాథ శరణాలయము

సికింద్రాబాదు)

౨౯ వ సంవత్సరపు కార్యనివేదిక

అనాథశరణాలయము రెండు సంవత్సరముల క్రింద సికింద్రాబాదు నగరమున స్థాపింపబడెను. ఇది హితసాధసంఘముయొక్క శాఖయై యున్నది. ఇట్టిది కడుబీదస్థితినుండి ప్రస్తుత మున్నదశ నొందుట శ్లాఘనీయమైన విషయమై యున్నది.

శరణాలయాశయములు

కుంటి; గ్రుడ్డి మొదలగు వికలాంగులకును, తమయన్నవారి దిక్కులేక అల్లల్లాడుచున్న వృద్ధులకును అన్నవస్త్రాదుపాయము లొసగుట.

చికిత్సాలయములనుండి యారోగ్య మొందరని నిరాశజెందిన రోగపీడితులకు యిచ్చుట స్థానమొసగి యంత్యకాలమువఱకు వారి నాదరించి వారికట్టి దుర్భర ఘటము రాకుండచేయుట

జాతిమత,దేశవివక్షత లేక స్త్రీపురుషభేదము పాటింపక శరణాలయము నందున్నవారి సాంఘిక, నైతిక, ఆత్మ, జ్ఞానాభివృద్ధికై పాటుబడుట.

ఈ శరణాలయమునందు చికిత్సాలయములందుండియు, పోలీసులచేదీసికొని రాబడిన దిక్కులేని వ్యక్తులను చేర్చుకొనబడుదురు.

ఈసంస్థ యుదారస్వభావులగు ప్రజలు దొట్టినిర్బంధములేక హృదయపూర్వకముగ నిచ్చు విరాళములచేతను, చందాలమూలమున వసూలగు చిన్నధనముచేతను పోషింపబడుట శ్లాఘనీయమైన విషయము.

ఈసంస్థయొక్క కార్యనిర్వాహకమును ముప్పైరు ఇటలీదేశపు వారియులును, మొకమైయుండు సోదరీమణియు. నుచితముగ జేయుచున్నారు.

ఈయాలయమున ముప్పది వంటెక త్తెలును, రెండు చాకలియు, యిద్దరు చండాలు వసూలుచేయువారు యొకపనిమనిషియు మాత్రము జీతమూలముపై యేర్పరుపబడియుండిరి.

ఆశ్రమవాసులకు భోజనము పగలు ౧౦కంట లకును. సాయంకాలమున ౬గంటలకును నొసగబడును. ప్రత్యేకాదరణ యావశ్యకమైన యాశ్రమవాసులకు ఉదయము ౭-౩౦గంటలకు బలవర్ధకమగు ఆహారము నొసగుట యేర్పాటుగలదు. రోగపీడితులకు, ప్రత్యేక సహాయము- లేర్పడబడి, రొట్టెపాలు, పండ్లు, కాఫీ, తేనీరు మొదలగునవి దుర్భరరోగిష్ఠులు చికిత్సాలయములకు పంపబడుదురు.

ఆశ్రమవాసులకు, వారి శక్తి సామర్థ్యమును బట్టి, తోటలు చేయుట, స్థలముల శుభ్రపఱచుట, కట్టెలుగొట్టుట, నవారు నేయుట మొదలగు పరిశ్రమలు గల్పింపబడును.

బధిరపంగ్వంధులు మహారోగులు వికలాంగులు. వారిమధ్యాహ్నమందన ల గనబడు సంతోషముచే వారు వారికుటుంబములోను దైవాధీనముచే దూరులయినను, కుటుంబసౌఖ్యమునకు దూరముగారని విశదము గాగలదు.

సంవత్సరారంభమున, శరణాలయమునందు ౧౨౯మంది యున్నటుల నివేదికనుబట్టి తెలియగలదు. సంవత్సరములో ౧౨౦గురు నూతనముగ చేర్చుకొనబడిరి. ౫౮గురు మరణించిరి. పదుగురు కుష్ఠరోగులు "డిచ్పల్లి" వైద్యశాలకు పంపబడిరి. మద్రాసు యున్మాద వైద్యశాలకు యొకవ్యక్తిమాత్రము పంపబడెను. విక్టోరియా మెమోరియల్ ఆర్ఫనేజికి యిద్దరుపంపబడిరి డెబ్బదిముగ్గురు శరణాలయమునందుండి విడుదల గాబడిరి. మరణాల్లోయున్నట్టియు, దిక్కులేని రోగులను శరణాలయమునందు చేర్చుకొనబడుట్టి నివేదిక హెచ్చుమరణముల సూచించుచున్నది. ఆశ్రమావరణలోనికి వచ్చినతరువాత యిట్టి దిక్కులేని రోగులు దయాదమనమువై వారికి దైవికముగ లేకూరినకష్టముల మరచి వారిజీవితముల నుత్సాహపూరితముగ జేసికొనుట, సూలము మొక్క సోదరవాత్సల్యమును. వాత్సల్యపేమయు చేకొల్పచాటుచున్నది. ఆ మమున ప్రవేశించిన తరువాత వారలోగడ దాపురించిన అకలిదప్పుల బాధలు, అనాథజీవనములమాని, శాంతియుతులై తమజీవితమునుగడుపుట సంతోషపూర్వకముగు విషయమైయున్నది.

సేవాశ్రమము-ప్రకటన

ఆశ్రమనివాసులగు ౧౨౯గురుగాని, లేక వీరిలో కొంతమందికిగాని భోజన సహాయము జేయుతలచినవారు సదశ్రమ కార్యకర్తనికి నమతు యుద్దేశములను కనీసము ౪౮గంటలకు ముందు తెలియజేయు ప్రార్థితులు. ఇట్లుగాదేని, యుకుపవదియొకరూపాయలు రొఖ్ఖరూపముగ కార్యనిర్వాహకులకు పంపిన వారివారి యుద్దేశానుసారము భోజన మేర్పాటు గావింపనగును. శాకాహారము మేర్పాటుజేయుమన్నను అట్లు జేయబడును- యిరువదియొక రూపాయలకన్న తక్కువ మొత్తమును పంపిన ... మొత్తమును

ముసల్మానువిద్యార్థులు జిన్నాగారి నెప్పుకోరు.

సంయుక్తరాష్ట్ర విద్యార్థిసంఘము యొక్క అధ్యక్షుడగు అన్సార్ హర్వానీగారు కాశీలో డిసంబరు ౭వతేది రాత్రిజరిగిన సంయుక్తరాష్ట్ర విద్యార్థి మహాసభయొక్క నాల్గవ వార్షికసమావేశములో ఉపన్యసించుచు భారతీయముసల్మాను విద్యార్థులు జిన్నాగారి ననుసరించుటలేదనిరి విద్యార్థులువిభేదాలకు ఇష్టపడుదురు కాని తమకశాలలలోను, బడులలోను సరియైనవిద్య చెప్పవలెనని వారుకోరుచున్నారనిరి.

సంస్థానాల ముస్లిం లీగు మహాసభ

అఖిలభారత సంస్థానాలముస్లింలీగువారి యాజమాన్యమున పూనాలో రాజ్యయమహాసభ ఒకటి జరుగగలదు. ఇదిఅఖిలభారత ముస్లింవిద్యామహాసభవారివార్షిక సమావేశముతో పాటు జరుగును. ఈసభకు అఖిలభారత సంస్థానాలముస్లింలీగు అధ్యక్షుడగు నవాబు బహద్దర్ యార్ జంగుగారు అధ్యక్షత వహింతురు.

బోస్ సోదరులు క్షమాపణ ఇయ్యవలె

గాంధీ మహాత్ముని వైఖరి

కలకత్తా, డిసెంబరు ౬

బెంగాల్ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యుడు వరదప్రసన్న పయిన్ గారికి గాంధీమహాత్మునివద్దనుండు వచ్చిన సందేశములో ఇట్లున్నది:

"నాకు బోసు సోదరులకును ఎంతస్నేహమున్నను వారిపట్ల నా కెంత గౌరవమున్నను, పార్టీపై విధించబడిన ఆంక్ష విషయములో నేను ఐక్యము కలుగజేసికోలేనని చెప్పవలసివచ్చినందున విచారంగానున్నది. క్రమశిక్షణకు కట్టుబడియుండనందుకు వారు క్షమాపణ తెలిపితేగాని ఆంక్ష తొలగించరాదని నా తలంపు."

బెంగాల్ కాంగ్రెసు రాజకీయాలలో వైషమ్యాలు తొలగించే నిమిత్తము బోస్‌సోదరులపై నిషేధాన్ని కాంగ్రెసు హైకమాండు తక్షణమే తొలగించేటట్లు చెయ్యవలసినదని గాంధీగారికి ప్రసన్న పయిన్‌గారు తంతివార్త పంపగా పై సమాధానము వచ్చినది.

సరిపడు యాత్రమవాసులకు మాత్రము భోజనమేర్పాటుగాగలదు.

ఇవియునుగాక, పాతబట్టలుగాని, నూతనవస్త్రములుగాని వంటపాత్రలుగాని, ధాన్యము గాని మతియేయితర సహాయమును చేసినను, అట్టివి శరణాలయ కార్యనిర్వాహకసభ్యులు కడుకృతజ్ఞతతో స్వీకరించెదరు.

ఎస్. శ్యామరావు.

గాంధీ మహాత్ముని ఆరోగ్యము

(... డిసెంబరు ౭)

సేవాశ్రమమునుండి సుశీలానాయర్ గారు వర్ధాకు నేడు వచ్చినారు. గాంధి మహాత్ముని ఆరోగ్యస్థితి యింకా సంతృప్తికరంగా లేదని ఆమె అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియపరిచెను.

గాంధీమహాత్ముని రక్తపుపోటు ఏకవిధంగా కాకుండా ఒక్కొక్కవేళ మారుచున్నదట- వారికి అలసట వలన నిస్త్రాణకలగవచ్చును- గాంధీమహాత్మునికి ప్రస్తుతము సంపూర్ణముగా విశ్రాంతి చాలా అవసరమైయున్నదని డాక్టర్ నాయర్ చెప్పినారు- అందువలన వారికి అనవసరముగా శ్రమకలిగించకూడదు. ఎంతో అవసరమైతేతప్ప ఎవ్వరూ గాంధిగారికి లేఖలు వ్రాయకూడదని డాక్టర్ నాయర్ విన్నవించినారు.

కలకత్తా విద్యార్థిసమ్మె

బెంగాలు విద్యార్థిసంఘమువారు డిసెంబరు ౬వ తేదినాడు అఖిల బెంగాలు హర్తాళ్ ను ఏర్పాటుచేసియుండిరి— ఆ ఏర్పాటుప్రకారము కలకత్తానగరమందలి అనేక కళాశాలలవిద్యార్థులు తమతరగతులనుండివచ్చి వీధులలో ఊరేగించి వెలింగ్టన్ స్క్వేర్ వద్దకు చేరిరి. అక్కడ సభ జరిపి, దేశమంతటను విద్యార్థులను, కార్మికనాయకులను, కాంగ్రెసునాయకులను అరెస్టులు చేయుచున్నందున, కొన్నిచోట్లనుండి కలసియున్న గురుకులను ఆ... ప్రతిపాదనము నామోదించిరి. బెంగాలు, ఢిల్లీ, మదరాసు, సంయుక్తరాష్ట్రములలో విద్యాపీఠములపైనను, ఇతర విద్యాసంస్థలపైను ఎట్టిచర్యలుగైకొనినారో లేక గైకొనుటకు సంకల్పించియున్నారో అవి ప్రజలకు ఘాతుకములై, నైతిక విరుద్ధములైన, సంస్కృతివిరుద్ధములైన, చర్యలవల్ల అభివృద్ధిమార్గములోనున్న భావములపై భారతదేశమంతటను ... నిర్బంధమైనట్లు తెలుచున్నదని సభవారు తలచిరి. సుభాష్ బోసుగారి విముక్తులకు సంతోషించిరి.

అస్సాం అసెంబ్లీస్పీకరు రాజీనామానీయరు

అస్సాం అసెంబ్లీస్పీకరు బసంత కుమార దాసు గారు రాజీనామానీయవలెనని కోరబడలేదు. ఈ ... గాంధిమహాత్ముని, మౌలానా అబుల్ కలాము గారును, అస్సాంనాయకులును ఇట్టి వ్యవహరించి అనుమతినిచ్చినారు. ఇంతకు కాంగ్రెసు అస్సాంలో రాష్ట్రీయ స్వాతంత్ర్య విధానమును గవర్నరు గారురద్దుచేయలేదు, అసెంబ్లీ ఇంకను పనిచేయుచునే యున్నది

సుభాషచంద్రబోసుగారి నిరశనదీక్షకారణము

బెంగాలు అసెంబ్లీ కలకత్తానగరమందు డిసెంబరు ౭వ తేదిసాయంకాలము సమావేశమైనపుడు ఆదాయశాఖమంత్రియగు సర్ బి. పి. సింగు రాయిగారు సుభాషచంద్రబోసుగారు తమనిరశనదీక్షకు కారణములేవియైనది ప్రెసిడెన్సీ జెయిలు సూపరింటెండెంటు గారికిని, హోం మంత్రిగారికిని, గవర్నరుకును, మంత్రివర్గమునకును తెలియజేసిరని చెప్పిరి. వాటిలో స్పష్టముగ తెలుపబడినకారణము తమవిముదలను సాధించుటయని రాయ్ గారుచెప్పిరి. మరియు భారతదేశరక్షణ యమావళి న్యాయమైనదనిగాని ప్రజాస్వామ్యమైనదనిగాని కాదనియు బెంగాలుప్రభుత్వమువారు దానిని వేర్వేరువ్యక్తులవిషయములో వేర్వేరువిధములుగా అమలుచేయుచుండుట న్యాయము కాదనియు, తనను అరెస్టుచేయుటయు, జెయిలులోనుంచుటయు, తనపై అభియోగమువేసి టయు కనిపెట్టుకొనునట్టిదిగను, ఆ హేతుకమైనదిగను ఉన్నదని సుభాష్‌బోసుగారు ఆగ్రహించినారట.

బోసుగారి నిరశనదీక్ష నిస్పృహకమైనదనితలచి ప్రభుత్వమువారు దానిని సాగవేయించుటకై ఎట్టిచర్యయు గైకొనలేదట.

భారతీయుని తనడబ్బాలో ఎక్కనీయలేదు

ఆంగ్లస్త్రీ ఆర్భాటము

బార్సిలై రైల్వేస్టేషనులో ఒకఆంగ్లస్త్రీ మొదటితరగతి టిక్కెట్టుకొనెను రైలుబండిలో మొదటితరగతిస్థానములు రెండేయుండెను ఒకటి ఆయాంగ్లస్త్రీకిని, ఇంకొకటి భారతీయునికిని నిర్ణయించబడియుండెను. కాని ఆయాంగ్లస్త్రీ తనకైనిర్ణయించబడినడబ్బాలో భారతీయుని ఎక్కనీయలేదు అందుచేరైలుబండి ఒకగంటకుపైగా ఆగవలసివచ్చెను. అప్పుడుమరియొకడబ్బా అందుకై తగిలించినతర్వాత బండికదిలెను

సింధురాష్ట్రంలో దోపిడ్లు

పోయిన ఏప్రిల్ ౧వ తేదినుండి నవంబరుతుదవరకు సింధురాష్ట్రంలో ౭౬ హత్యలు చేయబడినవి. మొత్తంమీద ల విలువగలసొత్తు దోచుకొనబడినది. విచారణము ౧౦౧ దోపిడ్లు ఈ సంగతి సింధురాష్ట్రప్రధాని సింధుశాసనసభలో డిసెంబరు ౬వతేదిన తెలిపిరి. పోలీసువారు ౨౩ దోపిడ్లకారకులజాడ తీసిరి. రూ ౫౫౫౦ ల సొత్తును సొంతదారులకు ఇప్పించగలిగిరి. ౫౦౫ మంది అరెస్టుచేయబడి విచారణకై పంపబడిరి

ప్రకటించబడని వ్రాతలు

మాకు ఈక్రిందివిషయములనుగూర్చి చేరియున్నవ్రాతలను ప్రకటించజాలనందుకు విచారపడుచున్నాము:—

౧ సింగరాయపాలెంరైతులదురవస్థ (వ్రాసినవారిపూర్తిపేరు, విలాసము తెలుపబడినతర్వాత ఆలోచించవలసియున్నది)
౨. శ్రీమాకేటిరామారావుగారి, శ్రీ ఇద్దరుటీరమణమూర్తిగారల బహిరంగలేఖలు (ఈవివాదములకు అవకాశమీయజాలము)
3. శ్రీశోలవాంధ్రగ్రంథాలయము (సర్పంపేట) కార్యదర్శిపేర ఎవరో వ్రాసినలేఖనూతనపత్రికటన.
౪. అమ్మనబోలుసమాచారము (సిఫాయిలు విసవిహరిస్తున్నది- వ్రాసినవారు బాధ్యతవహింప సంకోచించుచు, తమ పేరుతోకూడ ప్రకటింపనిచ్చిన ప్రకటించెదము)
౫. అమ్మనబోలుజాగీరు—తాళ్లులేకుండా కుప్పకొట్టించేకొత్తరకపుజాగీరు ప్రభుత్వము.
౬. ౧౯౪౦ సంవత్సరం జనపరిగణన షుమారుకు నిందాల ఆగచాట్లు (సంతకములేదు)
౭. ... ధర్మకరంలోవృద్ధవివాహాంకథ జరుగలేదని విశేషమువ్రాసినారు.
౮. పండితరం గాచార్యులుగారు (సనాతనధర్మప్రచారకులుగారికిలేఖ. ఇంతపెద్దలేఖ వేయజాలము)
౯. జాగీరుకోస్గిలో లక్ష్మీదేవరబోనాలు. ఇందేమి విశేషత?

సంవత్సరము చందా
౬ పాళీ రూపాయిలు
ఆరుమాసాలకు
౩ రూపాయిలు
(విదేశీయులకు
సం॥ చందా
... రూ
పాతప్రతి ... కు
వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only
Popular Paper
That reach
The masses
In the Dominions
Best Medium
for
Advertisement

Volume 15 Hyderabad-Dn Thursday 12 December 1940 Number 61

గ్రీకుసేనల పురోగమనవృద్ధి

ఇటాలీయసేనలు వెనుకకుతిరుగుచుండుట

డిసంబరు 8 వ తేదినాటికి అన్నిచోట్లనుండి ఇటాలీయ సేనలు ఎల్బాసనకువచ్చి చేరుచుండెను.

అల్బేనియా నైరుతిభాగములో అర్గిరో కాస్ట్రోకును ఆయోనీయ సముద్రతీరమునకు మధ్యనున్న పట్టణమగు డెల్వినోను గ్రీకుసైన్యమాక్రమించెను.

చేరటుకు గ్రీకులింకను చాలాదూరముననున్నరు, ఈ ఇటాలియసైనికకేంద్రమును వశపరచుకొనుటకు సకలసన్నాహములు గావించుచున్నారు.

అల్బేనియా ఆగ్నేయభాగంలో కొరిట్జాదగ్గరనున్న మోస్కోపోలిస్‌కు దాదాపు నైరుతిదిక్కున గల ఒకకొండను స్వాధీనపరచుకొని ఆ కొండమీదుగా గ్రీకుసైనికులు ఓగ్లోవో అను గ్రామమునకు దిగివచ్చిరి మనిస్ట్రాగ్రామమునకు ప్రక్కనున్న కొండమీది కోటను పట్టుకొనిరి.

అల్బేనియా మధ్యభాగమున తూర్పుకొనను పోగ్రాడెట్జుకు కొడ్డిమైళ్ళ నైరుతిగానున్న పొడోక్ జా గ్రామముదగ్గర ఘోరముగుయుద్ధముజరుగుచుండెను.

అల్బేనియామధ్యభాగమున కేంద్రమగు స్థానమునను డిబ్రా అన్నిచోట్లనుండి పారిపోయి వచ్చుఇటాలియనుసైన్యముల కాశ్రయమిచ్చుచున్న ఎల్బాసనును పట్టుకొనుటకు గ్రీకుప్రయత్నములు జరుగుచున్నవి. ఇటాలియనులిక్కడ ... కొనియుద్ధము వేయుటకు నిశ్చయించుకొనియున్నారు. తూర్పుకొనయున్న అక్రిడాసరస్సు ఒడ్డునయున్న ... పమును వశపరచుకొని గ్రీకులు ... అనుస్థలమును చేరుకొనిరి. ... దుర్గశ్రేణిచే పదిలమైయున్నది. ... వశపరచుకొనుచో ఎల్బాసనకు పోవురోడ్డును వశపరచుకొన వచ్చును. ... మీదుగా పోయిఖన్ అనుచోటును పట్టుకొనునెడల తూర్పుననున్న ఇటాలియనుసైన్యము ఎల్బాసను చేరకుండ చేయవచ్చును. ఇందుకుగూడ గ్రీకులు ప్రయత్నముచేయుచున్నారు.

పోగ్రాడెట్జు ప్రాంతమునండి ఎల్బాసనుకు గ్రీకుసైన్యము పోవలసియున్నది. గనుక ఎల్బాసను ప్రస్తుతముచాలాదూరమున నున్నదని చెప్పవచ్చును.

ట్రావిట్జా ... తోరా పర్వతపంక్తులను ఆక్రమించుకొనుటగూడ ఎల్బాసనుపై దాడికిదారకరించును. అందుకు గ్రీకులు ప్రయత్నించుచుండక పోలేదు.

పోగ్రాడెట్జు చుట్టుప్రక్కల కొండలప్రదేశములో జరిగినపోరాటములో ఇవతేదిన ... ఇటాలియను సైనికులను ఒకసైనికాధికారిని గ్రీకులు ఖైదీలుగా పట్టుకొనిరి.

ఇటలీనుండివచ్చుసప్లయిలను సైనికులను అందుకొనుచున్న అల్బేనియా రేవులలో ఒకటగు వాలోనామీద బ్రిటిష్‌విమానములు శుక్రవారము, నాడు బాంబులువేసినపుడు ఆయుధశాలకు ప్రక్కనుండిన సైనికభవనములమీదను సైనికమోటారు సముదాయముల మీదను బాంబులు ప్రేలెను.

గ్రీసుకు ఆయుధములు పరికరములు పంపుటకు వీలున్నదా లేదా అని అమెరికాసంయుక్త రాష్ట్రప్రభుత్వాధికారులు యోచించుచున్నట్లు తెలియుచున్నది.

డిసంబరు 8వ తేదినాటికి అల్బేనియాలో మరికొన్ని ముఖ్యస్థలములనుగూడ పట్టుకొనిరి.

కొడ్డిమైళ్ళ ... ఇటాలియను అల్బేనియను సైనికులను గ్రీకుసైన్యము ఓడగొట్టెను.

అర్గిరో కాస్ట్రోవిజయముమూలంగా అలేనియా ... దక్షిణభాగములో ... ఇటాలియను పాలనకింక విముక్తి కలిగినదని చెప్పవచ్చును.

ఉత్తరదక్షిణ అల్బేనియాలకు మధ్యనున్న అల్బేనియా మధ్యభాగమున కేంద్రస్థానము నున్న ప్రధాన ఇటాలీయను సైనికకేంద్రమగు ఎల్బాసనును పట్టుకొనుటకు గ్రీకుసేనలు పోగ్రాడెక్ నుండి బయలుదేరినవి.

స్కంపి ... దిలోయకుండా ఎల్బాసనుకుపోవు రోడ్డును అందుకొనకుండ ... పట్టణములోను ... నుండి కష్టతరమగు ... బలమైనకోటపంక్తులు అడ్డుగానున్నవి. ఆదివారంనాడు ... దగ్గర గ్రీకుసేనలువిజయమును సాధింపగలిగెను. రాడోకేల్ అనుగ్రామమును దాపుననున్న ఒకకొండను వశపరచుకొనెను. కోటలపంక్తులనెట్టయిన సంరక్షించి ఎల్బాసనుకు పోవురోడ్డు గ్రీకులకులభించకుండజేయవలెనను గట్టిపట్టుదల అక్కడి ఇటాలియను సైన్యము ... ... నది.

డేవాలిపద ప్రాంతందగ్గరనున్న కొండలను స్వాధీనపరచుకొనవో అక్కడనుండి ఎల్బాసనుకుపోవుటకు దారిఏర్పడును. ఇక్కడ రెండు కొండలమీదనున్న ఇటాలీయులను వెడలగొట్టుటకై గ్రీకులు శిరంగులనమితముగా ప్రేల్చిరి.

అల్బేనియాలో అన్నిచోట్లనుండి ఇటాలీయ సైన్యములు ఎల్బాసను చేరుకొనుచున్నవి.

బ్రిటిషు విమానములు అల్బేనియాకోస్తాలోని ఇటాలీయఓడలమీద బాంబులువేసినపుడు ఒక ఓడకుమంచిగాదెబ్బతగిలెను. వాలోనా మీదమరల దాడిజరిగినది.

ఇటాలీయ విమానములు ... గ్రీకుపట్టణములపై బాంబులువేయుటవల్ల కొందరుపౌరులు మరణించిరి.

ఇటాలియనులు మొదటవేసిన ఆక్రమపు ఎత్తులు

ఇటాలియను జాలియా సైనికడివిజను దగ్గర నుండిపట్టుబడిన రహస్యపత్రములవల్ల చాలాసంగతులుబయటపడినవి. గ్రీసుపైయుద్ధము ప్రారంభింపకముందే అల్బేనియాలోని ఇటాలియను సైనికదళములకు యుద్ధకార్యక్రమమునుగురించి ఇటలీనుండి సందేశములువచ్చుచుండెను. యుద్ధము ప్రారంభించుటకు రెండురోజులకుముందు ... బకు ... తేసి ... వశపరచుకొని ఆక్రమించుటకు సమయమాసన్నమైనదని సందేశములువచ్చెను. సరిహద్దుదగ్గరనున్న గ్రీకుసైనికదళములపైన యుద్ధప్రకటనలేకనే ... విజృంభించి చెల్లాచెదరుగావింపవలెనని ఒకసందేశమువచ్చెను. దీనినిబట్టిచూడగా గ్రీసును ఎటులైన ఆక్రమించవలెనను ఉద్దేశ్యముతో చాలాకాలమునుండి ఇటలీ ... పన్నుచుండినట్లును గ్రీసుపై యుద్ధముజరుపుటకు న్యాయమైనకారణమేమియు లేనట్లునుస్పష్టమగుచున్నది.

అమెరికా విమానసహాయము

గ్రీసుకుకావలసిన యుద్ధవిమానములు పంపుటకు యితరవిధములసహాయము చేయుటకును అమెరికా సంయుక్తరాజ్య ప్రభుత్వము అంగీకరించినట్లు అమెరికాలోని గ్రీసురాయబారికార్యాలయములోని ... అమెరికాలో ... ఏ ... గ్రీసు కొనుటకు ... అభ్యంతరము లేదని స్పష్టీకరింపబడెను.

డిసంబరు ౯వతేదినాటికి గ్రీకుసేనలు ... క్లైసూరా మరియు ... ముందు అర్గిరో కాస్ట్రో ... ... మైళ్ళ ... ... ఇటాలీయసేనలు ... కాంటా క్లైసూరా ... ... పోరాడుచున్నవి.

... గ్రీకుసేనలు ముందుకు త్రోసికొనిపోవుచుండెను.

హైదరాబాదు (దక్కన్) నగరమందు ప్రథమపంక్తిగణ వివాహముగా గావించుకొన్న వధూవరులు శ్రీమతి సౌ॥ రాజలక్ష్మాంబ బ్రహ్మచారి గోవిందాచార్యులగారలు.

ఈవివాహము వారంటునాటరంతయు ... అనేకములైన విఘ్నభయములను లక్ష్యముచేయక జరిగినది. ఈవివాహితులకు శ్రీ కొమ్మూరి బాల బ్రహ్మానందదాసుగారు ఆశీర్వచనమువంపిరి.

ఫ్రాన్సుకు హిట్లరు షరతులు

ఇటలీ హక్కులను నిర్లక్ష్యము చేయుట

బెర్లిను డిసంబరు 8

ఆల్సేసు లోరేనలను జర్మనీవశముచేసి ఫ్రెంచిరేవులను జర్మనీ ఉపయోగించుటకు ఒప్పుకొనవలెనని పీటన్ గారికు సంధిషరతులు సూచింపదలచినట్లు బెర్లిన్‌కువార్తవచ్చెను.

ఇటలీతరఫున ఏర్పడిన షరతులు కోరబడవు. ఫ్రాన్సు వలసరాజ్యాలలోనైనను కార్సికా ట్యూనిసు సహా అన్నియు ఎట్టిమార్పులేక యుండును. ఇటలీ ఆటకోరకే యుద్ధములోచేరను.

ఇంగ్లాండుపైదాడిసలుపుటకు అవసరమగు రేవులు తప్ప తక్కిన ఫ్రాన్సుదేశమంతయు హిట్లరు విడిచిపెట్టుటకు అంగీకరించెను. ఈ రేవులైనను ఫ్రెంచిపరిపాలనలోనే యుండును.

రష్యాసేనల యుద్ధవ్యూహసాధన

సమాయుద్ధ సంసిద్ధత

మంగోలియా సరిహద్దుదగ్గర రష్యాసేనలు యుద్ధవ్యూహసాధనములను చేయుచున్నవి.

జనరలు పొపోవు అనరష్యనుసేనాని రష్యాయొక్క తూర్పు ప్రాంతములోనున్నాడు. అచటనొక సైనికాధికారుల సమావేశముజరిగినది. ఈసభలో జనరలుపోపోవు ... ... 'ఎటువంటి పరిస్థితులలోనైనను ఎక్కడయుండినను మన రష్యాసేనలు యుద్ధమునకు సిద్ధముగానున్నవి.'

జనరలు స్మష్కొవిచ్ చెప్పెరి. రష్యనుసేనకు కొన్నిలోపములింకను అవి ... యుద్ధవిధానము ... రష్యాసేనాధికారులు ... ... రష్యాసేనలు ... ఆయుధపరికరములను ... ...

మాస్కోనగరములో ... సైనికోద్యోగులసభలో ... రాజకీయశాఖాధిపతియగురష్యనులుధికారి యిటుచెప్పెను. 'ఎటువంటి ఆపదయైనను రష్యాసేనయుద్ధమునకు సిద్ధముగానుండవలెను. రష్యాను రక్షించవలెను.'

జాతీయపతాకము తొలగింపుడు

సహకారసంఘాల రిజిష్ట్రారు ఆజ్ఞ

మధ్యరాష్ట్రములో సహకారసంఘ ... పారిసుమండి బేటుల్ సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షుడగు ఆర్ యస్ మిశ్రాగారికివచ్చినఆజ్ఞలో ఆబ్యాంకుపైనుండి కాంగ్రెసు పతాకముతొలగించవలసినట్లుకోరబడినది. అందుపై మిశ్రాగారువిషయంలోఅనేకములైన సెంట్రల్ బ్యాంకులకుప్రాముగా ... సెంట్రల్ బ్యాంకునుండివచ్చినజవాబులో ఆబ్యాంకుపై కాంగ్రెసుపతాకము బ్యాంకుసౌంతఖర్చుతో ఏర్పాటుచేయించబడెననియు దానిస్థాపనోత్సవమును పూర్వమధ్యరాష్ట్రప్రధానిగనుండిన యల్ జి ఖారేగారు కమిషనరు డిప్యూటీ కమిషనరుల సమక్షంలో జరిపిరనియు తెలుపబడినది. ఇపుడు మిశ్రాగారు బేటుల్ బ్యాంకుపై పతాకముపెట్టినందుకును తీయించుటకును అయినఖర్చును వారికారకులగు డైరెక్టరులను డి రాబట్టకొనుటకు కోరబడినారు.

ప్రకటన

నాతండ్రి కొత్త వీరయ్య సా॥ వెనికెపల్లి తా॥ హుజూరాబాదు జిల్లా కరీంనగరు జాయదాదు ఖాందాన్ ముత్తరికాపూర్వాస్తిని నాకు చెందబడేదాన్ని చెర్చే ప్రయత్నంచేస్తు ... నష్టపెట్టుతూ వున్నాడు యిట్టి పూర్వాస్థిని నష్టపెట్టడంకు ధర్మశాస్త్రం ఖానూన్ నుంచి యేతీరు హక్కు లేదు. కొందరు తన అక్కర పూర్తివాండ్లు కలిసి చాలవరకు అనేకతీర్ల నష్టపెట్టె అభిలాషవుండి యితని ప్రాణంను తీసుటకు ప్రయత్నించుతు వున్నారు. నాతండ్రిదిమాగు చెడినది కావున యిందు మూలమున సమస్తజనులకు తెల్యపర్చడమేమనగా నా తండ్రితోని జాయదాదు ఖాందాన్ ముత్తరికాపూర్వాస్థ అనగా స్థిరాచరాస్థులు గల్లా వ దిన్నులు వగైరా యేవిధముది అయినప్పటికి తీసుకోగూడదు. తీసుకున్నయడల అట్టి లాభంకు మూరు నష్టంకు పాత్రులు కాగలరు మరియు నాతండ్రి చేయ నట్టి ముంతఖల్ పట్టా భూములు బైనామాలు మరియు యెవ్విధమయిన దస్తావేజులు రహానామాలు వసియ్యతునామాలు హిబానామాలు వగైరా మీకు చేసినప్పటికి వాటికి మా విజ లేక బిలామావిజా యెవ్విఅయినప్పటికి చెల్లనేరవు మరియు వాటతో నాకేమియు బాధ్యత యుండదు. ఫక్తు

చ ౧ ౩ ౫౦ సాల్

ఇట్లువిధేయుడు

కొత్త వెంకటనారాయణ రెడ్డి వ॥ వీరయ్య

సా॥ వెనికెపల్లి యెల్లాస్సురం

తా॥ హుజూరాబాదు

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn Editor S Prathapa Reddy B A B L,